GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# జిమ్సర్ ఆస్పత్రిలో కేంద్ర ప్రభుత్వఆరోగ్య పధకం

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆస్పత్రి ద్వారా కేంద్రప్రభుత్వ ఆరోగ్య పధకం (సిజిహెచ్ఎస్) సేవలు అమలులోకి తీసుకువస్తున్నట్లు కేంద్రప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ పధకం ద్వారా కేంద్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగస్తులు, పదవీ విరమణ పోందిన వారు, న్యాయశాఖ కు చెందినవారు, పాత్రికేయులు ఇతరత్రా విభాగాల వారు వైద్య సేవలను పొంద వచ్చునని జిమ్సర్ ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్యామ్బాబు బుధవారం తేది: 27-06-2018న ఓ ప్రకటనలో తెలిపారు.జిమ్సర్ వైద్య సేవలను సిజిహెచ్ఎస్ పధకం కింద పొందగోరే వారు ముందుగా తమ పేర్లను ఆస్పత్రిలో నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## జిమ్సర్ ఆస్పత్రి:

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జమ్సర్) ఆస్పత్రి 650 పడకలతో నిపుణులైన వైద్యలతో వివిధ సేవలను అందిస్తోందని డాక్టర్ శ్యామ్బాబు తెలిపారు.అయిదు ఆపరేషన్ ధియేటర్లతో పాటు ఐసియు విభాగాలు, సర్జికలల్ ఇన్సెంటివ్ కేర్ యునిట్, బ్లడ్ బ్యాంక్, 24 గంటలు పనిచేసే ప్రయోగశాలలు, సిటీస్కాన్, ఎక్స్రే పరీక్షా విభాగం వంటివి ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రశాంత వాతావరణంలో నిరుపమాన సేవలను అందిస్తున్న జిమ్సర్ ఆస్పత్రి ని సిజిహెచ్ఎస్ కు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**తేది: 27-06-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి